గౌడవెల్లిలో పంటపాలాలను సందర్శించిన మల్లారెడ్డి యూనివర్శిటి విద్యార్థులు

మేడ్చల్, నవంబర్ 6. ప్రభాతవార్త : మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటి విద్యార్థులు ఫీల్డ్ విజిట్ కోసం మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామాన్ని సందర్శించి వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల సాగు పద్ధతి, పంటల రకాల వివరాలను రైతులను అడిగి, పండించే పంటలు, గిట్టుబాటు ధరలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, రైతులు, యూనివర్శిటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంటపోలాలను సందర్శించిన యూనివర్శిటి విద్యార్థులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పర్యటన

శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఉదయం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభిస్తున్నట్లు శామీర్‌పేట రైతుసేవా సహకార సంఘం చైర్మన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేటలో, కేశవరంలో, ఉద్దెమర్రి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి మల్లారెడ్డి పర్యటించి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి పర్యటించి లబ్దిదారులకు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని ఆయన సూచించారు.

శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

- నిధులు మంజూరు చేయక ఆగిపోయిన నూతన భవనం

- ఎస్‌టి కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న విద్యా బోధన

శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

అర్థాంతరంగా ఆగిపోయిన నూతన భవనం

పెద్దేముల్, నవంబరు 6, ప్రభాతవార్త: పెద్దేముల్ మండల పరిధిలోని మదనంతాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గ్రామంలోని ఎస్‌టి కమ్యూనిటి హాల్‌లో విద్యాభోధనలు కొనసాగిస్తున్నారు. కమ్యూనిటి హాల్‌లో ఒకే గది ఉండటంతో విద్యార్థులం దరిని ఒకే చోట కూర్చోబెట్టి విద్యా బోధనలు సాగించేందుకు ఇబ్బందులు తప్పడంలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కమ్యూనిటి హాల్ చిన్నదిగా ఉండటంతో మద్యాహ్న భోజనాన్ని వడ్డించడానికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. ఉపాధ్యాయుల, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం కోసం మదనంతాపూర్‌లో నూతనంగా పాఠశాల భవనం నిర్మించేందుకు 2021 సంవత్సరములో రూ.5 లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసారు. అట్టి నిధులతో పిల్లర్లు వేసి రూఫ్ వరకు నిర్మాణం చేపట్టి వదిలేసారు. పాఠశాల భవన నిర్మాణం కోసం మరిన్ని నిధులు మంజూరు చేయక ఆర్థాంతరంగా ఆగిపోయింది. నూతన భవనం పూర్తి చేయకపోవ డంతో పాటు, ఇరుకిరుకు గదిలో విద్యాభోధనలు సాగుతుండటంతో ఇటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు మరో 5 లక్షలు అవసరమని, అట్టి నిధులను మంజూరు చేయాలని సర్పంచ్ గోవర్ధన్ డిమాండ్ చేస్తున్నా రు. ఇట్టి విషయమై పంచాయతీరాజ్ ఏఈ సిద్దార్థకు వివరణ అడుగగా పాఠశాల భవన నిర్మాణపు పనులకయ్యే మరిన్ని నిధుల కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు.

శంషాబాద్ సంబరాలు చేసుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు

టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

శంషాబాద్ నవంబర్6,ప్రభాతవార్త : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో శంషాబాద్‌లో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి ,మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు దూదల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుమ్మమహేందర్ రెడ్డి,పార్టీ నాయకులు గణేష్ గుప్తా,జాంగీర్ ఖాన్ బుచ్చిరెడ్డి,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,మురళి యాదవ్,కొనమోల్ల శ్రీనివాస్,బక్కరత్నం జివై ప్రభాకర్ మోహన్ రావు హనుమంతు,పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్‌లో సంబరాలు జరుపుకుంటున్న టీఆర్ఎస్ శ్రేణులు

షాద్‌నగర్, నవంబర్ 6, (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ టీఆర్ఎస్ విజయకేతనం ఎగరవేయడంతో షాద్‌నగర్ టీఆర్ఎస్ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మునుగోడు ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం పట్టణ ముఖ్యకూడలీలో టీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి ఆనందోత్సహాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయిలు తిపించుకుంటూ జై తెలంగాణ నినాదాలు, జై కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలే నేడు ఈ గెలుపు కారణమని, ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని మరోసారి రుజువైందని వారు ఆనందం వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలు బీజేపీ అహంకారానికి సరియైన బుద్ధి చెప్పారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ శిశుసంక్షేమా శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రాజ్యలక్ష్మీ, మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, సర్వర్‌పాష, టీఆర్ఎస్ నాయకులు నడికూడ యాదగిరి, నందకిషోర్, శ్రీశైలంగౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తగిన పరిహారం చెల్లించకుంటే భూములు ఇచ్చేయండి

నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త : భూమికి తగిన పరిహారం ఇవ్వకుంటే మా భూములు మాకు ఇవ్వాలని చందన్‌వెల్లి భూనిర్వాసితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన ఆదివారం 99వ రోజుకు చేరింది. ఈసందర్భంగా చందన్‌వెల్లి భూనిర్వాసితులు మాట్లాడుతూ.... అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తాతల కాలం నుండి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అరు హులైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందేవరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, భూనిర్వాసితులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త: ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వాలను పెంచాలని రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్-రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణగుప్త అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్య శ్రీవాసవీ కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన ఘట్‌కేసర్ మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నేతి రాములుగుప్త కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మండలశాఖ అధ్యక్షులుగా పసుపునూరి చంద్రశేఖర్‌గుప్త, ప్రధానకార్యదర్శిగా తేలుకుంట్ల శ్రీధర్‌గుప్త, కోశాధికారిగా పోల విశ్వనాధంగుప్త, పట్టణ శాఖ అధ్యక్షులుగా రవ్వ శరత్‌బాబుగుప్త, ప్రధానకార్యదర్శిగా గార్ల పాటి వెంకటేశ్వర్లుగుప్త, కోశాధికారిగా అయిత శ్రీరాములుగుప్తలతో పాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు షేక్ జహంగీర్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ అబ్బ పానియాదగిరియాదవ్, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధిలు పాల్గొనగా వారిని సంఘం సభ్యులు శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సంఘం బలోపేతం, కార్తీక వనబోజనాలు, ఆర్యవైశ్య మహాసభ భవన నిర్మాణంపై రాష్ట్ర అధ్యక్షులు పలు విషయాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పార్శి ప్రకాష్‌గుప్త, ఆర్గనైజింగ్ కార్యదర్శి బచ్చు ప్రమోద్ గుప్త, సంఘం వ్యవస్థాపకులు బచ్చు మారయ్యగుప్త, తాజా మాజీ అధ్యక్షులు బచ్చు శ్రవణ్‌కుమార్, నగేశ్, కోటేశ్వరరావు, చంద్రశేఖర్, రాజరాజు, శ్రీనివాస్, బిక్షపతి, సత్యనారాయణ, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీనారాయణగుప్త (ఆర్యవైశ్య కార్యవర్గసభ్యులకు సన్మానం)

మునుగోడులో కూసుకుంట్ల గెలుపుతో జిల్లాలో

అంబరాన్ని అంటిన సంబరాలు

- మంత్రి ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో వాడవాడలా ర్యాలీలు,సంబరాలు

మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 6, (ప్రభాతవార్త) : గత నెల రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఉత్కంఠభరితంగా కొనసాగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించటంతో జిల్లాలోని టీఆర్ఎస్ శ్రేణులు వాడ వాడల్లో సంబరాలను జరుపుకున్నారు. జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు షాద్‌నగర్ అంజయ్యయాదవ్, చెవెళ్ల కాలె యాదయ్య, జిల్లా పరిషత్ ఛైర్మన్ తీగల అనితహరినాథ్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డిలతో పాటు రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల నుంచి స్థానిక శాసన సభ్యులు, మున్సిపల్ ఛైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు మునుగోడులోని ఆయా మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచార బాధ్యతలను కొనసాగించారు. జిల్లా మంత్రి సబితాఇంద్రారెడ్డి ఇంఛార్జీగా నిర్వహించిన కక్కునూరు గ్రామంతో పాటు గిరిజన తాండల్లో బీజేపీ అభ్యర్థి కంటే టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిక మెజార్టీ రావడంతో సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ప్రచారం నిర్వహించిన పార్టీ నాయకులు మహేశ్వరం నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాలు, పట్టణ కేంద్రాల్లో భారీగా ర్యాలీలు నిర్వహించి బాణసంచాలు, టపాసులు కాల్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం, మరికొన్ని ప్రాంతాలో వాహనాలపై డీజేలు ఏర్పాటు చేసుకొని టీఆర్ఎస్ శ్రేణులు అంగరంగ వైభవంగా ఆట పాటతో సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం ఉదయం మునుగోడు ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రారంభంలో మూడు, నాలుగు రౌండ్ల ఎన్నికల పలితాలు వెల్లువడే సమయంలో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కొంత ముందజల్లో ఉన్నట్లు సమాచారం రావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో కొంత నిరుత్సహం వ్యక్తమైనప్పటికీ తదనంతరతం 6,7,8,9 వరుస రౌండ్లలో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి అంచల వారిగా మెజార్టీతో ముందుకు దూసుకుపోవడంతో మధ్యాహ్నం నుంచి టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకోవడం, టీవీల ముందు కేరింతలు కొట్టే దృశ్యాలు వాడవాడల్లో కనిపించాయి. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో మహేశ్వరంలో టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

మహేశ్వరంలో..

మహేశ్వరం, నవంబర్ 6, (ప్రభాతవార్త) : మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తమ సమీప బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై విజయవం సాధించడం పై తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని రావిర్యాల, సర్దార్‌నగర్, మంకాల్, హీమమ్‌గూడ ప్రధాన శ్రీశైలం రహదారిపై టీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. గత నెల రోజులుగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోసం నాంపల్లి మండలంలో పలు గ్రామాల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశామని టీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మునుగోడు పరిధిలోని కక్కునూరుతో పాటు స్థానిక గిరిజన తాండల్లో రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంఛార్జీగా ఉన్న గ్రామాల్లో టీఆర్ఎస్ అభ్యర్థికి బీజేపీ అభ్యర్థి కంటే మూడు వందలకు పైగా ఓట్లు ఆధిక్యం సాధించామని వారు గుర్తు చేశారు. తుక్కుగూడ అయ్యప్ప దేవాలయం నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించ బాణసంచా, టపాసులు కాల్చుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కౌన్సిలర్లు రవినాయక్, రెడ్డిగళ్ల సూమన్, లావణ్య, రాజు, బూడిద తేజస్వీశ్రీకాం త్‌గౌడ్, మండల టీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు కామిల్‌రాజు, టీఆర్ఎస్ నాయకులు కళ్యాణ్‌విక్రం గౌడ్‌లతో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త

అలియాబాద్ 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి జగ్గంగూడ ఫీడర్, 11కెవి గుబ్బా ఫీడర్‌ల పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు గమనించాలని అలియాబాద్ విద్యుత్ సెక్షన్ ఎఇ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు మరమ్మతు పనుల కారణంగ అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాలకు, అదే విధంగ గుబ్బ కంపెనీ, మరి కొన్నింటికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కులుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ లైన్స్‌కు చెట్ల కొమ్మలు ఇబ్బందిగ ఉన్న చోట కొమ్మల తొలగింపు జరుగుతుందని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

మునుగోడులో టీఆర్ఎస్ విజయం పట్ల సంబరాలు

కొడంగల్,నవంబర్ 6ప్రభాతవార్త

మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూచుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల కొడంగల్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మునుగోడు ఉపఎన్నికల ఫలితాలు వెల్లడి కావడంతో కొడంగల్, బొం రాస్‌పేట్, దౌల్తాబాద్ తదితర మండలాలతో పాటు పర్సాపూర్,రుద్రారం, అంగడిరైచూర్, హస్నాబాద్, తుంకిమెట్ల,బొంరాస్‌పేట్ తదితర గ్రామాల్లో టీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తు సంబరాలు జరుపుకున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టికి కంచుకొటలుగా ఉన్న కొండాపూర్,నెర్మెట గ్రామాలకు ఇంచార్జ్‌గా వ్యవహరించిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితో ఆయా గ్రామాల్లో టీఆర్ఎస్ అభ్యర్థికి 304 ఓట్ల మెజార్టీ రావడంతో కొడంగల్ టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రుద్రారంలో స్వీట్లు పంచుతు సంబరాల్లో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు

ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తరచుగా ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల కార్యనిర్వాక ఛైర్మన్ నవీన్ కుమార్ సూచించారు.ఆదివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు మండల న్యాయ సేవా కమిటీ వికారాబాద్ ఆధ్వర్యంలో ఆరోగ్యం అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ ,స్కూల్ ఆఫ్ ఎక్సెల్స్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని హైకోర్టు న్యాయమూర్తులు ఎం.లక్ష్మణ్,సాంబశివరావు నాయుడుల తో కలిసి సందర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన శిబిరంలో జస్టిస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లయితే తెలియని విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,ఆరోగ్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నో అనర్థాలకు గురవుతామని ఆయన అన్నారు.స్థానికంగా డాక్టర్ జగన్మోహన్ ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. ఇలాంటి ఉచిత క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఆరోగ్య పరిస్థితి విషమించినప్పుడు సమయానికి అంబులెన్స్ లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.డాక్టర్ జగన్మోహన్ సొంత ఖర్చులతో ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. సమాజంలో సేవ చేయడానికి ముందుకు వచ్చే వారి సేవలను సద్వినియోగం చేసుకుంటూ వారిని ప్రోత్సహించడంతో పాటు వారికి సహకరించాలని సూచించారు.కొన్ని సందర్భాల్లో కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉండడం వల్ల ప్రజలు న్యాయవాదులపై ఒత్తిడి తేవడం వల్ల ఆరోగ్యం దెబ్బ తినడం జరుగుతుందని ఆయన అన్నా రు. అనంతరం న్యాయమూర్తి లక్ష్మణ్ మాట్లాడుతూ....జబ్బు వస్తే కొన్ని సందర్భాల్లో ఆస్తులు అమ్ముకొని వైద్యం చేసుకోవాల్సి వస్తుం దని అన్నారు.సమాజంలో సేవ చేసే వారు ముందుకు వస్తే వారికి మన చేయూతనందిస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఒక్కో సందర్భాల్లో ఒక్క నిమిషం కూడా చాలా అవసరమని మన మంతా కూడా ఎంతో కొంత సహాయం అందిస్తే కొంతమందినైనా కాపాడే వారిమౌతామని పేర్కొన్నారు.న్యాయమూర్తి సాంబశివరావు నాయుడు మాట్లాడుతూ...వైద్యులకు రోగులకు విడదీయరాని బంధం ఉందని అన్నారు.ఆరోగ్యం పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.మనం చేసే పనులతోనే మన ఆరోగ్యం ముడిపడి ఉంటుందని అన్నారు.ప్రస్తుత సమాజంలో యువత ఆహారపు అలవాట్లలో మార్పులు తెచ్చుకోవాలని జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటిప్పుడు పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వాహకులు డాక్టర్ జగన్మోహన్ ,వికారాబాద్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్,పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ యాదవ్,న్యాయమూర్తి శ్రీదేవి,బార్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు,వైద్య అధికారులుపాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో న్యాయమూర్తులు మొక్కలు నాటారు.

పాల్గొన్న ప్రముఖులు

ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేస్తున్న దృశ్యం

ఇండ్ల నిర్మాణానిక ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి నవంబర్6,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 63 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా బుధవారం నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల కృష్ణయ్య, చెట్ల లక్ష్మమ్మల ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నం మోహన్ రెడ్డి ,మనోహర్, నాయకులు బోదాసు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిలో జడ కొప్పు కోలాటం

జడ కొప్పు కోలాటంలో పాల్గొన్న పలువురు నాయకులు,తదితరులు

తలకొండపల్లి నవంబర్6,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం దగ్గర జడ కొప్పు కోలాటం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలువురు హాజరై తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,డేవిడ్ రేణు రెడ్డి, గుండ్రాతి జంగయ్య,కోల రమేష్,పవన్ వాల్మీకి,రాములు,ఊరుకొండ రామచంద్రి వనం శివయ్య,జంగయ్య,భజన భక్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి నవంబర్6,ప్రభాతవార్త : మాజీ ఎంపిటిసి సురమల సత్తయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.దీంతో ఆదివారం ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి సత్తయ్యను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వరుణ్, జగన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత చేపపిల్లలను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

-పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి

బొంరాస్‌పేట్,నవంబర్6,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల పరిధిలో పలుగ్రామాల్లో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొంటారని మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి అన్నారు. ఉదయం 10గంటలకు బొంరాస్‌పేట్ పెద్దచెరువులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేస్తారని,అక్కడి నుండి 10:40గంటలకు ఏర్పుమళ్ళ గ్రామంలో ఉన్న కాకరవాణి ప్రాజెక్టులో చేపపిల్లలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రాజెక్టులో వదలడం జరుగుతుందని అన్నారు.11:30 గంటలకు చేపపిల్లల పంపిణీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,జడ్పీటీసి,ఎంపిపి, పిఎసిఎస్ చైర్మన్,సభ్యులు, రైతుబంధు గ్రామ, మండల అధ్యక్షులు,వివిధ గ్రామాల ఎంపిటీసిలు, గ్రామసర్పంచ్‌లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని అన్నారు.

శబరిమలకు పాదయాత్ర చేపట్టిన స్వాములు

బషీరాబాద్,నవంబర్ 06,ప్రభాతవార్త: బషీరాబాద్ మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు ఆదివారం నాడు బషీరాబాద్ నుండి శబరిమలకు పాదయాత్రను ప్రారంభించారు.గురుస్వామి సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో చందర్ స్వామి,రాఘవేందర్ స్వామి,గుండు స్వామి పాల్గొన్నారు.ఈ పాదయాత్ర 41రోజుల వరకు కొనసాగుతుందన్నారు.ఈకార్యక్రమంలో బషీరాబాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నేడు షాబాద్ మండలంలో శుభోదయం

షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గతంలో మొదలు పెట్టిన శుభోదయం కార్యక్రమం 7వ తేది సోమవారం ఉదయం 7గంటలకు షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్, అంతారం గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గూడూరు నర్సింగ్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాసమస్యలను తెలుసుకునేందుకే శుభోదయం కార్యక్రమానికి మన ఎమ్మెల్యే కాలె యాదయ్య శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

అపూర్వ సమ్మేళనం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త :పోతుగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్న తనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిదని, విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఉపాధ్యాయులు అంగూర్‌నాయక్, అమీర్‌పేట్ మాధవరెడ్డి, ఆనంద్, మల్లేష్, శివకుమార్, పూర్వ విద్యార్థులు మాణిక్యం, మల్లేష్, సుధాకర్, శివకుమార్ , సందీప్ ఉన్నారు.

తక్కళ్లపల్లి వేంకటేశ్వరగుట్టపై కార్తీక మాస ప్రత్యేక పూజలు

యాచారం, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి తక్కళ్లపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి గుట్టపై కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సాయిరాం ఆధ్వర్యంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక వన భోజనాలు, సత్యనారాయణస్వామి వ్రతాలు, కార్తీక దీపోత్సవం, శివ రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలను పూజారులు సుధాకర్‌శర్మ, ప్రవీణ్‌కుమార్‌శర్మ, ప్రకాష్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాజీ సర్పంచ్ లలిత నారాయణరెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి గుట్టపై పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చౌదరిగూడలో స్వీట్లు పంచుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు

సంబరాలు నిర్వహిస్తున్న నాయకులు

జనగాంలో సంబురాలు జరుపుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు

బషీరాబాద్‌లో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

మునుగోడులో టిఆర్ఎస్ విజయం

సంబురాల్లో పార్టీ శ్రేణులు

జిల్లెడు చౌదరిగూడలలో..

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 06,(ప్రభాతవార్త): మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో టపాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని భావించిన ప్రజలు టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హఫీజ్, కో ఆప్షన్ మెంబర్ కోనెరు నర్సింగరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, గోపాల్‌రెడ్డి, రాములు, పడకంటి వెంకటేష్, అజ్మీరి, నర్సింహులు, నవీన్, భాను, మహేష్, శివకుమార్, హైమద్, కళ్యాణ్, వెంకట్‌రాములు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో..

బషీరాబాద్,నవంబర్ 06,ప్రభాతవార్త: మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రత్యర్థి రాజగోపాల్ రెడ్డిపై విజయం సాధించటంతో బషీరాబాద్ మండల తెరాస నాయకులు ఆదివారం నాడు అంబేద్కర్ కూడలి వద్ద టపా సులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాము నాయక్ మాట్లాడుతూ బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చివరకు తెరాస అభ్య ర్థికే ప్రజలు పట్టం కట్టారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మంత్రిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్, నవంబరు 6, ప్రభాతవార్త: నల్లగొండ జిల్లాలోని మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంపై స్థానిక తెరాస నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని జనగాం గ్రామంలో టపాసులు పేల్చి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ముకుంద్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాయని అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని, మునుముందు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పెద్ద నర్సప్ప, పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో..

బొంరాస్‌పేట్,నవంబర్6,ప్రభాతవార్త : మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిచిన సందర్భంగా మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు బాణాసంచాకాల్చి కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.మండల కేంద్రంలో రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, వైస్ఎంపిపి సుదర్శన్‌రెడ్డి,తుంకిమెట్ల చౌరస్తాలో ఎంపిటిసి తిరుపతయ్య,నూతన మండలం దుద్యాల్‌లో నరేష్‌గౌడ్ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మునుగోడులో ప్రజలు సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి భారీ అధిక్యంతో ఎమ్మేల్యేను గెలిపించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యునాయకులు మహేందర్,కోఅప్షన్ మెంబర్,శేఖర్‌గౌడ్, ఎంపిటీసి ఎల్లప్ప, నేహ్రూనాయక్, జలీల్, ఉపసర్పంచ్ అంజి,వెంకట్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు

సంబురాలు జరుపుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు

పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త : మునుగోడు విజయంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజా ఎన్నికల్లో మునుగోడు విజయం సాధించడంతో టీఆర్ఎస్‌కు తిరుగులేదన్నారు. టీఆర్ఎస్ సంక్షేమ పథకాలతోనే విజయం సాధించామన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన చల్లా శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

శామీర్‌పేటలో..

శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త

మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించటం పట్ల శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో పలు చోట్ల టిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామంలోనూ టిఆర్ఎస్ నాయకులు, పలువురు టిఆర్ఎస్‌కు చెందని ప్రజాప్రతినిధులు పాల్గొని టిఆర్ఎస్ విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

మేడ్చల్‌లో..

**మేడ్చల్, నవంబర్ 6. ప్రభాతవార్త ఃఃః

సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య దంపతులు

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లో ఆదివారం శ్రీసత్యనారాయణస్వామి వత్రాలు ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సాముహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపారు. ఆర్యవైశ్యశ్రీవాసవి కళ్యాణ మండపంలో పలువురు దంపతులు స్వామి వ్రతాలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతియేటా ఇక్కడ సాముహిక వ్రతాలు జరుపుతున్నామని వారు తెలిపారు. ప్రత్యేకంగా వ్రత పీఠలను పసుపు, కుంకుమ, మామిడి ఆకులు, పూలతో అలంకరించి అర్చకుల మంత్రోచ్చారణాలతో సత్యనారాయణస్వామి ఐదు వ్రత కథలు వినిపించి పంచామృతం, పూలు, పండ్లను స్వామికి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాల వితరణ చేశారు. మండలఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి చంద్రశేఖర్, కార్యవర్గం ఆధ్వర్యంలో వ్రతాలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

మరోసారి మంచి మనస్సు చాటుకున్న రాజునాయక్

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

యాచారం, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాజునాయక్ మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఆరిగేడ్ల దేవుడు రాములమ్మ దంపతులు కడు పేదరికంలో జీవనం సాగిస్తున్నారు. కనీస వసతులైన మరుగుదొడ్డి సదుపాయం కూడా లేని పరిస్థితుల్లో మాజీ సర్పంచ్ రాజునాయక్‌ను సంప్రదించడంతో స్పందించిన రాజునాయక్ మరుగుదొడ్డి నిర్మాణ ఖర్చులకు గాను రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం దేవుడు, రాములమ్మలు మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనకుండా సహాయం చేసిన రాజునాయక్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాజునాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయడంలోనే తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హైమదీ బేగం, ఎండి షాహేద్, శ్రీ కృష్ణ యాదవ యూత్ అధ్యక్షుడు సైతాన్ శేఖర్, కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

కొడంగల్,నవంబర్ 6ప్రభాతవార్త

మున్నూర్‌కాపు సంఘం అధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆదివారం సంఘం నాయకులు దుద్యాల మండల కేంద్రంలో మున్నూర్‌కాపు విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు సిరుసన్ శ్యాంసుందర్,నర్సిరెడ్డి,బాకారం చంద్రశేఖర్‌లు మాట్లాడుతు ప్రతి సంవత్సరం సంఘం తరపున విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు దుద్యాల వెంకటయ్య, రాజు,శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కెఎల్, ఎస్‌బి చెక్కుల పంపిణీ

ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ఘట్‌కేసర్ తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఘట్‌కేసర్ మున్సిపల్, మండలం, పోచారం మున్సిపాలిటీలకు చెందిన 58 మంది కళ్యాణలక్ష్మీ, 16 మంది షాదీముభారక్ పథకం మొత్తం 74 చెక్కులను లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు.

యాచారంలో టిఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

యాచారం, నవంబర్ 6 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల ఆదివారం మండలంలోని టిఆర్ ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించి అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ సంబరాలు...

గుమ్మడిదల, నవంబర్ 6, ప్రభాతవార్త: మునుగోడు విజయంపై టిఆర్ఎస్ శ్రేణులు గుమ్మడిదలలో మండల పార్టీ అధ్యక్షులు మహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసీ కుమార్ గౌడ్, ఎంపిటిసి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, దర్గా శ్రీనివాస్, మంద భాస్కర్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నంధ్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, ఎండి పయాజ్ షరీఫ్, వివిధ గ్రామల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మెథడిస్ట్ చర్చ్‌లో కృతజ్ఞత కానుక వేడుకలు

సంగారెడ్డి, నవంబర్ 6, ప్రభాతవార్త: మెథడిస్ట్ చర్చిలో ఆదివారం కృతజ్ఞత కానుక వేడుకలను ఘనంగా నిర్వహిం చారువేడుకలకు ఇంటర్నేషనల్ స్పీకర్ బ్రదర్ అనిల్‌కుమార్ పాల్గొని ప్రార్థనలు నిర్వహిచారు. భారీ సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బ్రదర్ అనిల్ కుమార్ కు మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. పాస్టర్ విజయ రావు, సభ్యులు సునీల్ కుమార్, ప్రకాష్, ఫ్రాంక్లిన్ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు మూత్ర శాలలు నిర్మిస్తే కూల్చి వేస్తారా?

-దేవాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన అయ్యప్ప భక్తులు
-ఆలయ ఖాళీ స్థలంలో మూత్రశాలలు నిర్మించి భక్తుల సమస్యలు తీర్చాలి

చేవెళ్ల, నవంబర్ 6, ప్రభాతవార్త : అయ్యప్ప మాల వేసిన భక్తులకు మాత్ర శాలలు నిర్మిస్తే కూల్చి వేస్తారా అంటూ అయ్యప్ప భక్తులు నిరసన తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంకు తాళం వెసి సుమారు 74 మంది అయ్యప్ప మాల వెసిన భక్తులు నిరసన తెలిపారు. చేవెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాయంకు సంబందించిన భూమిలో భక్తుల సౌకర్యం కోరకు మూత్ర శాలలు నిర్మిస్తున్నామని, అంతే కాని ఎవరి స్వార్ధం కోసం దేవాలయం స్ధలం కబ్జా చేయడంలేదని భక్తులు తెలిపారు. దేవాలయం స్ధలం పక్కనేగల ప్లాట్ యజమాని చేవెళ్ళ సహకార సంఘం మాజీ చైర్మన్ దేవర శ్రీదర్‌రెడ్డికి ప్లాట్‌లో అపార్ట్‌మెంట్‌ను త్వరలో నిర్మాణం చేపడుతామని, దేవాలయం అధికారులతో కుమ్మక్కై రాత్రి వేళల్లో నిర్మాణం చేపట్టారని 74 మంది స్వాములపై కెసు పెట్టాడని, ఇందుకు నిరసనగా స్వాములు ముకుమ్మడిగా దేవాలయంకు తాళం వేసి వెళ్లిపోయారు. దేవాలయం స్ధలంలో దేవాలయంకు వస్తున్న భక్తులకు, అయ్యప్ప మాల వెసిన స్వాములకు మూత్ర శాలలు నిర్మిస్తే తప్పేముందని పలువురు నిలదీస్తున్నారు. వెంకటేశ్వర స్వామి దేవాయం స్ధలంలో అయ్యప్ప గుడికి వచ్చిన భక్తులకు స్వాములకు మూత్ర శాలలు నిర్మిస్తే అలయ అధికారులు కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని, గుడి స్ధలాన్ని కబ్జా చేసి వ్యాపారం చేసుకుంటే తప్పని, భక్తుల సౌకర్యాం కోసం మూత్రశాలలు నిర్మిస్తే కూల్చివేయాల్సిన అవసరం ఎముందని అధికారులు తెలియజేయాలని దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గూప్తా ప్రశ్నించారు.అయ్యప్ప దేవాలయంకు తాళం వెసిన నిరసన తెలుపుతున్న అయ్యప్ప భక్తులతో మాట్లాడి సముదాయించి తాళం వేయడం మంచిది కాదని, అయ్యప్ప దేవాలయం తాళం తెరువాలని దేవాలయ పూజారి శ్రీపాదు పంతులు, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అగిరెడ్డిలు కోరి తిరిగి తాళంను భక్తులకు అందజేశారు. భక్తులు అయ్యప్ప దేవాలయంకు వెసిన తాళంను తీసి దేవాలయంను తెరిచారు. భక్తులకు మూత్ర శాలలు లేక ఇబ్బందులు తలేత్తుతున్నాయని, భక్తులు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్ధలంలో మూత్రశాలలను దాతల సహకారంతో నిర్మిస్తున్నామని అయ్యప్ప భక్తులు తెలిపారు.

అయ్యప్ప దేవాలయంను తాళంను తీసి దేవాలయంను తెరువాలని భక్తులకు తాళం చేవిని అందజేస్తున పూజారి శ్రీపాదు పంతులు, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అగిరెడ్డిలు

స్వీట్లు పంచిపెడుతు సంబరాలు జరుపుకుంటున్న తెరాస నాయకులు

మంత్రి మల్లారెడ్డికి వినతిపత్ర ం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్ తదితరులు

అభివృద్ధి, ప్రజాసంక్షేమమే టిఆర్ఎస్‌ను గెలిపించాయి

మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, నవంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమమే మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపించాయని మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆదివారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో పార్టీ శ్రేణులు స్వీట్లు పంచిపెడుతు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్,సీనియర్ నాయకులు మంచన్‌పల్లి రవి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించాయని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో తాము చేపట్టిన ఎన్నికల ప్రచార గ్రామాలలో టిఆర్ఎస్‌కు ఆధిక్యం రావడం అభినందనీయమని అన్నారు. మునుగోడు ప్రజలు తెరాస పట్ల అభిమానాన్ని చాటుతు సరియైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. మునుముందు మరో 20 ఏళ్ళ వరకు టిఆర్ఎస్ అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్,టిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు ధన్‌రాజ్, సీనియర్ నాయకులు ముదిని రాములు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

నీరు, రోడ్డు, రిజిస్ట్రేషన్లపై మంత్రికి వినతి

ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలో నెలకొన్న మంటినీటి, రోడ్లు, రిజిస్ట్రేషన్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవిగౌడ్ మంత్రి మల్లారెడ్డిని కోరారు. ఈమేరకు ఆదివారం ఆమె జారీ చేసిన వినతి పత్రాలను మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్ మంత్రిని కలిసి అందజేశారు. జీఓ.118 ప్రకారం చౌదరిగూడ పంచాయతీ వెంకటా ట్రిటౌన్‌షిప్ లోని పలు సర్వేనంబర్లలలో నిలిచిపోయిన స్థలాలు, ఇండ్ల రిజి స్ట్రేషన్ల తిరిగి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శేషాద్రినగర్‌కాలనీలో మంచినీటి సరఫరా లైన్‌కు హైదరాబాద్ జలమండలి ఇంటి రూ.11,000ల చొప్పున చెల్లించాలని ప్రతి పాదించారని కాలనీవాసులు దీనిపై ఇబ్బందులు పడుతున్నారని, నారపల్లి నుంచి కొర్రెముల వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా అధికారులతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ టిఆర్ఎస్ కార్యదర్శి వెంకటేశ్, బైరు విఘ్నేష్‌గౌడ్, చెట్టి రాముగౌడ్ తదితరులు ఉన్నారు.

మునుగోడులో ఓటమి బీజేపీకి చెంప పెట్టు

కొడంగల్ రూరల్, నవంబరు 6 (ప్రభాతవార్త)ః మునుగోడు ఉప ఎన్నికలో ఓటమి బీజేపీకి చెంప పెట్టులాంటిదని ఎంఐఎం తాలూకా అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక ఎంఐఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ లాంటి మతతత్వ ఎపార్టీలను భూస్థాపితం చేయాలన్నారు. మునుగోడులో ప్రజలు ఇచ్చిన తీర్పు సరైందనన్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్న బీజేపీకి రాబోయే రోజుల్లో పుట్టగతులుండవన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు.

కళాకారులకు ఎల్లవేళలు అండగా ఉంటాను : ఎమ్మెల్యే

గుమ్మడిదల, నవంబర్ 6, ప్రభాతవార్త: మండలంలోని నల్లవల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భజన మండలి కళాకరుల బృందం గ్రామంలో కళా ప్రదర్శనలు చేయుటకు గాను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తనవంతుగా 15 వేల రూపాయలను వారికి ఆర్థిక సహాయం చేశారు. రూపాయలను కళాకారుల బృందానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, గుమ్మడిదల మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పయాజ్, షరీఫ్, టీఆర్ఎస్పీ అధ్యక్షులు కానోజి రాము, నల్లవల్లి యూత్ అధ్యక్షుడు దిలీప్ గౌడ్, కళాకారులు మన్నె మల్లేష్, లక్ష్మణ్, లింగం గౌడ్, రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

శిక్షణను వినియోగించుకొని ఉపాధి పొందాలి

మహిళలకు ధృవపత్రాలు అందజేస్తున్న పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త: మహిళలు శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ నారాయణగార్డెన్స్‌లో ఆదివారం శ్రీసాయి ఎంపర్‌మెంట్ సోసైటీ నిర్వహకురాలు మంజుల ఆధ్వర్యంలో జరిగిన విజిలెన్స్ అవగాహన సదస్సు, మహిళలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంఛగొండితనం నిర్మూలనకు అధికారులు, సిబ్బందికి లంఛాలు ఇవ్వకూడదని చైర్‌పర్సన్ తెలిపారు. కుట్టుశిక్షణ పూర్తి చేసిన అర్హులైన 200 మంది మహిళలకు గుర్తింపు కార్డులు, ధృవపత్రాలను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో నాబార్డ్ మేనేజర్ శిరీష, ఎస్ఎస్ఈఎస్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం పూజలు

న్యాల్‌కల్, నవంబరు 6,ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రుద్రాభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. కార్తీక మాసం 12వ రోజైన ఆదివారం గొల్ల సంగన్న, గొల్ల పండరి, మున్నూరన దేవేందర్ కుటుంబ సభ్యులు అర్చ కులు శివమూర్తిస్వామి, సిద్ధయ్యస్వామి మంత్రాలు వల్లిస్తుండగా రుద్రాభి షేకం పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆంజనేయస్వామికి, ఉప దేవతలకు పూలమాలతో అలంకరించి శివలింగానికి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.

హత్నూరలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు

హత్నూర, నవంబర్ 6, ప్రభాతవార్త:

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండలంలో ఆదివారం సాయంత్రం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన హత్నూర, దౌల్తాబాద్ తోపాటు ఇతర గ్రామాలలో విజయోత్సవాలు జరుపుకున్నారు. దౌల్తాబాద్‌లో జరిగిన విజయోత్సవాలు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

మునుగోడు ఉప ఎన్నికతో బిజెపి పతనం షురూ..

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

చేవెళ్లలో టపాకులు కాల్చి సంబరాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

చేవెళ్లలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, నవంబర్ 6, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో బిజెపి పతనం మొదలైందని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య,మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నంలు విమర్శించారు. అదివారం చేవెళ్ల మండలం కేంద్రంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య,మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నంలు ఇరువు తమ వర్గాలతో విడి విడిగా పటాకులు కాల్చి, స్వీట్స్ పంచి గెలుపు సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య,మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నంలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అభివృద్ధిని గెలిపించారన్నారు. తెలంగాణ ప్రజల అత్మగౌరవానికి జరిగిన పోరాటంలో అత్మగౌరవమే గెలిచిందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ వెంటనే ఉన్నారని, ఎన్నికల ఫలితాలే నిరుపించాయన్నారు.దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలౌతున్నాయన్నారు. తెలంగాణలో అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుందన్నారు. తెలంగాణలో బిజెపి పతనం మొదలైందని, రాష్ట్రం నుండి బిజెపిని తరమి తరమి కోట్టేరోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి మంగళి బాల్‌రాజ్, సర్పంచులు వెంకటేశం గుప్తా, శంకర్, జాంగీర్,శివారెడ్డి, మానిక్యరెడ్డి, వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు శివప్రసాద్, రుద్రారం క్రిష్టారెడ్డి,బ్యాగరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్డీ జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఎన్‌పీఆర్డీ జాతీయ మహాసభలను విజయవంతం చేద్దాం

- షాద్‌నగర్‌లో 3వ జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల

షాద్‌నగర్, నవంబర్ 6, (ప్రభాతవార్త) : వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేసే ఎన్‌పీఆర్డీ అఖిల భారత 3వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని వికలాంగుల జాతీయ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య కోరారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్‌పీఆర్డీ సభలు జరగడం ఆనందంగా ఉందని, దేశంలో వికలాంగుల హక్కుల కోసం ఈ వేదిక ఎన్నో పోరాటాలు చేస్తుందని వారు కొనియాడారు. వికలాంగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. వికలాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, దివ్యాంగులకు విద్యా ఉపాధి అందేలా చూడాలని వారు కోరారు. డిసెంబర్ 26, 27, 28వ తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు, దేవరంపల్లి రాజశేఖర్‌గౌడ్, మధునాల యాదయ్య, మహిళ కమిటీ సభ్యులు కుసుమ, సత్తెమ్మ, గౌసియ, మనీలా, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో టీఆర్ఎస్ సంబరాలు

కొందుర్గులో సంబరాలు జరుపుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు

కొందుర్గు, నవంబర్ 6, (ప్రభాతవార్త) : మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించినందుకు మండల కేంద్రములో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని ముఖ్య కూడలీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తర్వాత బాణసంచాలను కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు. అలాగే శ్రీరంగాపూర్‌లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో బాణా సంచాలను కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, నాయకులు రామకృష్ణ, గోపాల్, జగదీశ్వర్‌గౌడ్, మీరాపురం వెంకటయ్య, సున్నాల శ్రీను, రెడ్డి నర్సింలు, దర్గా రాంచందర్, బీమిడి రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, సచిన్, విజయ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీలి విప్లవం సృష్టిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, నవంబరు 6, ప్రభాతవార్త: తెలంగాణలో నీలి విప్లవం సృష్టించేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువుల్లో 3 లక్షల 50 వేల చేప పిల్లలను ఎమ్మెల్యే వదిలారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టు కుని ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేపపిల్లలను అందిస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నిరర్తిదేవ్, ఎట్టన్న, వెంకటేశ్, షకీల్, మత్స్యకారులు పాల్గొన్నారు.

స్వాగత తోరణం నిర్మాణానికి శంకుస్థాపన..

పటాన్‌చెరువు, నవంబరు 6,ప్రభాతవార్త: మండలంలోని పాటి గ్రామం లో స్వాగతం తోరణం నిర్మించేందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదివారం శంకుస్తాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పాలన కొనసాగుతోందన్నారు. రాజకీయా లకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ మున్నూర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విహెచ్‌పి ఆధ్వర్యంలో హిత చింతకుల సమ్మేళనం

చౌటకూరు, నవంబరు 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం హిత చింతకుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమాన్ని పురస్కరించుకుని సభ్యత్వ నమోదు చేశారు. గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ హిత చింతకుల సభ్యత్వాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార తెలంగాణ రాష్ట్ర సహసం యోజక్ మదుర నేని సుభాష్ చందర్ మాట్లాడుతూ ప్రతి హిందువు విశ్వహిందూ పరిషత్‌లో సభ్యత్వాన్ని పొందాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులు సభ్యతం అందుకోవాలని వినతి చేశారు. కార్యక్రమంల

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వాణి రమణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. మోదమున, బ్రహ్మాంజలి, బంటురీతి బావములోన, మూషిక వాహన, రామాయణ శబ్దం, పుష్పాంజలి, కృష్ణశబ్దం, పలుకే బంగారమాయేనా, తరంగం అంశాలను కళాకారులు మహాలక్ష్మి, అశ్రిత, అద్వికా, తన్మయి, శృతి, వాసవి, తరుణి, త్రిపాఠి, పుష్ప, హాసిని, శ్రీవర్ష, శ్రీ వైష్ణవి, సిరి, నిషిక, అనుశ్రియ తదితరులు ప్రదర్శనలు ఇచ్చారు.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

కంటోన్మెంట్, నవంబర్ 6, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్ర జా సమస్యలను దశాల వారిగా పరిష్క రించేం దుకు అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నామ ని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 1వ వార్డు చి న్నతోకట్టలో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రాంతంపై సవతి ప్రేమ చూపుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, 1వ వార్డు అధ్యక్షుడు కృష్ణ మోహన్, నాయకులు మర్రి అమరేందర్‌రెడ్డి, బానాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామక్రిష్ణ 6,7 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గులాబీ శ్రేణుల జోష్

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఘనవిజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు బాణ సంచా పేల్చి, రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించుకున్నారు.తెలంగాణ భవన్‌లో గులాబీ శ్రేణుల జోష్ జోరుగా కనిపిం చింది. ఇక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు నగర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణి చేసుకున్నారు.

(ప్రభాతవార్త - హైదరాబాద్)

ప్రకృతి పారవశ్యం

సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్న గండిపేట పార్కు

వీకెండ్‌లో కిక్కిరిసిపోతున్న ల్యాండ్‌స్కేప్ పార్కు

ప్రకృతి ఒడిలో ఒలలాడుతున్న సందర్శకులు

గండిపేట పార్కును నెలకు 50వేల మంది సందర్శిస్తున్నారు

పార్కులో ఆడుకుంటూ మైమరిచిపోతున్నా విద్యార్థులు

గండిపేట పార్కు అందాలు ఆస్వాదించేందుకు నగరంలోని పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు బస్సులు కట్టుకొని తమ పిల్లలను ఇక్కడిక తీసుకువచ్చి ఆడిస్తున్నారు. ఈ పార్కులోకి వచ్చిన చిన్నారులు లేడి పిల్లల్లా గెంతుతూ, దూకుతూ స్నేహితులతో కలిసి కబుర్లు చెప్పుకుంటూ మైమరిచిపోతున్నారు. ముఖ్యంగా చెరువు అందాలు చూసి మరింత కేరింతలు కొడుతూ ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తున్నారు. సాధారణ విద్యార్థులే కాకుండా బదిరులు, మానసిక వికలాంగులను సైతం నిర్వాహకులు ఇక్కడికి తీసుకువచ్చి ఆడిస్తున్నారు. శనివారం సికింద్రాబాద్‌కు చెందిన శ్రీవిద్య సెంటర్ ఫర్ స్పెషల్ చిల్డ్రెన్స్ 63మంది విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతి తీసుకువచ్చి ఆడించి పాడించారు. అలాగే శేరిలింగంపల్లి సర్కిల్‌లోని హఫీజ్‌పేట్ ప్రాంతానికి చెందిన విజ్డమ్ పాఠశాలకు చెందిన 100మందికి పైగా విద్యార్థులు వచ్చి ప్రకృతి అందాలు ఆస్వాదించారు. వీరితో పాటు పెద్ద ఎత్తున సాధారణ పౌరులు, వృద్ధులు కూడా ఈ పార్కును సందర్శించారు.

పార్కులోని చెట్టు కింద భోజనాలు చేస్తున్న మానసిక వికలాంగులు



గండిపేట జలాశయం వద్ద సందర్శకులను విశేషంగా ఆకర్శిస్తున్న పార్కు అందాలు

నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త : నిత్యం యాంత్రిక జీవనంతో.. వాహనాల రణగొణ ధ్వనుల మధ్య కలుషిత గాలిని పీలుస్తూ, కాంక్రీట్ జంగల్‌లో జీవిస్తూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్న రాష్ట్ర రాజధాని ప్రజలకు గండిపేట పార్కు అహ్లాదాన్ని పంచుతూ నూతనోత్తేజాన్ని కలిగిస్తుంది. రాజధాని నగర శివారుల్లో ఉన్న గండిపేట జలాశయం వద్ద రూ.32.కోట్లు పెట్టి కొత్తగా నిర్మించిన ల్యాండ్‌స్కేప్ పార్కును అక్టోబర్ 11.వ,తేదీన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. 6.ఎకరాల విస్తీర్ణంలో చూడగానే మనస్సును రంజింపచేసే రంగు రంగుల పూల మొక్కలు, పచ్చిక బయళ్లు, గండిపేట్ జలాశయం నీటిపై నుంచి పార్కులోని సందర్శకులను తాకే పిల్ల గాలులు నగర వాసులను ఇట్టే కట్టిపడేస్తున్నాయి. ఈ పార్కుల నిలబడి చూస్తే కనుచూపు మేర నీరే కనిపిస్తుండడం, కేవలం రెండు మీటర్ల దూరంలోనే చెరువు నీరు కనిపిస్తుండటంతో చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ జలాశయంలో కనిపిస్తున్న అలలు సముద్రంను దగ్గర నుంచి చూసిన అనుభూతి కలిగిస్తున్నాయని సందర్శకులు సంబ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు. మొత్తంమ్మీద వీకెండ్‌ను ఎంజాయ్ చేసేందుకు గండిపేట్ ల్యాండ్‌స్కేప్ పార్కు చలా బాగుందని నగర వాసులు పేర్కొంటున్నారు. ఈ పార్కు నిర్మాణం, నిర్వాహణ మొత్తం హెచ్ఎండిఏ ఆధ్వర్యంలోనే కొనసాగుతుంది.

శరవేగంగా కొనసాగుతున్న లైటింగ్ పనులు.. ఈ పార్కులో సందర్శకులను మరింత అలరించేందుకు లైటింగ్ సిస్టం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సాయంత్రం సమయంలో లైటింగ్ వెలుతురులో ఈ పార్కులోకి వస్తే సముద్రం పక్కనే ఉన్న బీచ్‌లలో ఉన్న అనుభూతిని మిగిలిస్తుందని హెచ్ఎండిఏ అధికారులు అభిప్రాయపడుతున్నారు. జిల్‌జిల్ జిగేల్‌మనేలా చేపడుతున్న లైటింగ్ పనులు పూర్తయితే మధ్యాహ్నం కన్నా రాత్రి ఆరు నుంచి 9.గంటల వరకు ఈ పార్కులో సందర్శకులు ఎక్కువ ఆనందానికి లోనతువుతారని అధికారులు పేర్కొంటున్నారు. పాటలకు అనుగుణంగా రంగు రంగుల లైట్లు వచ్చిపోతుంటాయని, ఆ అనుభూతిని మాటల్లో చెప్పడం కంటే ఆస్వాదిస్తేనే అసలైన మజా లభిస్తుందని అధికారులు తెలుపుతున్నారు. అతి త్వరలో ఈ లైటింగ్ సిస్టంను సందర్శకులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొంటున్నారు. హైదరాబాద్ మహానగరం చాలా వేగంగా విస్తరిస్తుందని, ఒకప్పటి గ్రామాలైన నార్సింగి, మణికొండ, కోకాపేట్‌లు ఇప్పుడు పూర్తిగా హైటెక్‌సిటీని తలపించేలా మారిపోయాయని, ఈ ప్రాంతాలలో పెద్ద పెద్ద అపార్టుమెంట్లు, విల్లాలు వెలిశాయని, వీటిల్లో ఉండే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బడా పారిశ్రామిక వేత్తలు, సంపన్నులు అందరూ గండిపేట్ పార్కుకు వచ్చి ప్రకృతి అందాలు ఆస్వాదిస్తూ, ఒత్తిడిని తగ్గించుకుంటున్నారని ఈ పార్కు వద్ద ఉన్న హెచ్ఎండిఏ అధికారులు పేర్కొంటున్నారు.

పార్కులోకి ప్రవేశ రుసుము రూ.50.. ఈ పార్కులోకి వెళ్లే వారికి హెచ్ఎండిఏ అధికారులు ప్రస్తుతం ఒక్కరికి రూ.50.వసూలు చేస్తున్నారు. కారు, బైక్ పార్కింగ్ ఫీజులు లేవు. ఇక్కడ ఎలాంటి తినుబండారాలు లేవు. సందర్శకులు ఏమి తినాలనుకున్న వెంట తీసుకురా వాల్సిందే. గండిపేట్ చెరువు కట్ట మొత్తం సందర్శకులు, వారి వాహనాల పార్కింగ్‌తోనే కనిపిస్తుంది. ముఖ్యంగా శని, ఆదివారాలు అయితే చీమల దండులాగే సందర్శకులు వస్తున్నారు. సాధారణ రోజుల్లో 1200.మంది వరకు వస్తుంటే శనివారం 3.వేలు, ఆదివారం ఏకంగా 5.వేల మంది సందర్శకులు వస్తుంటారని అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పేర్కొన్నారు. నెలకు సుమారుగా 50.వేల మంది గండిపేట పార్కును సందర్శిస్తున్నారు. క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి, పార్కింగ్ ఫీజులు పెడితే ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి లక్షపుష్పార్చన

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 6, ప్రభాతవార్త : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి మూల విరాట్ నందు కార్తిక మాసం సందర్భంగా ఆదివారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ ట్రస్టీ కె.సాయిబాబాగౌడ్, సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి ఎస్ అన్నపూర్ణ మాట్లాడుతూ బల్కంపేట శ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నందు ఈ నెల 8వ తేదీన చంద్రగ్రహణం ఉన్నందున ప్రతీ రోజు నిత్యం జరుగుతున్న మాదిరిగా శ్రీ అమ్మవారి అభిషేకము అలాగే నివేదన కార్యక్రమాలు జరిపిన తదుపరి ఉదయం 8:30గంటలకు దేవాలయం మూసివేయబడుతుందని తెలిపారు.

డీజిల్.. హడల్

గ్రేటర్‌లో పెరుగుతున్న డీజిల్ పొల్యూషన్

వాతావరణంలో పెరుగుతున్న నైట్రోజన్ ఆక్సైడ్

నిత్యం నగరంలో 40లక్షల లీటర్ల డీజిల్ వినియోగం

డొక్కు వాహనాల్లో 70 శాతమే మండుతున్న డీజిల్

పొగతో ఉక్కిరిబిక్కిరవుతోన్న సిటీజనులు

హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త : గ్రేటర్‌లో డీజిల్ పొగ సిటీజనులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. డొక్కు వాహనాలు విడదల చేస్తోన్న ఉద్గారాల్లో నైట్రోజన్ ఆక్సైడ్ మోతాదు రోజు రోజుకూ పెరుగుతుండడంతో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి. ఇంజిన్ సామర్థ్యం సరిగా లేని వాహనాల్లో వినియోగిస్తున్న డీజిల్ 70 శాతమే వినియోగం జరుగుతోంది. దీంతో భారీగా పొగ వెలువడుతోంది. ప్రధానంగా ఆర్టీసీ బస్సులు, ట్రక్కులు, కార్లు, జీపులు,ఆటోట్రాలీలు, సెవన్ సీటర్ ఆటోలు ఇతర డీజిల్ ఆధారిత వాహనాలు ఈ జాబితాలో ఉన్నాయి. నగరంలో సుమారు 65లక్షల వాహనాలుండగా వీటిల్లో నిత్యం సుమారు 40లక్షల లీటర్ల డీజిల్, మరో 50లక్షల లీటర్ల పెట్రోలు అవసరం.డీజిల్ ఆధారిత వాహనాలు సుమారు 30 లక్షల వరకు ఉన్నాయి. వీటిలో వినియోగిస్తున్న డీజిల్ మొత్తం మండకపోవడం తో మిగిలిన నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. మహానగరంలో డీజిల్ వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యంలో ప్రధానంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లు న్నాయి. దేశరాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ సగటున 63.74 టన్నుల మేర నైట్రోజన్ ఆక్సైడ్‌లు వెలువడుతుండగా గ్రేటర్ నగరంలో 69.51 టన్నులు ఉత్పన్నమౌతున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పేర్కొంటున్నారు.

నైట్రోజన్ ఆక్సైడ్‌లతో ఉక్కిరిబిక్కిరే.. నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత పెరిగితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నైట్రోజన్ ఆక్సైడ్లు గాలిలోని ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్ల (వీఓసీతో చర్యలొంది భూమిపై ఓజోన్ స్థాయిని పెంచుతాయి. ఆమ్ల వర్షాలు, పొగ మంజుకు కారణమవుతున్నాయి. మొక్కల ఎదుగుదలను అడ్డుకుంటాయి. వీటి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతంలో దీర్ఘకాలికంగా గడిపితే మనిషి ఊపిరితిత్తుల పొరలు దెబ్బతినే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఫలితంగా శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటిస్, ఆస్తమా,దగ్గు తదితర వాటికి దారి తీసే అవకాశముందని స్పష్టం చేస్తున్నారు. నిత్యం నగర పర్యావరణంలోకి అతి సూక్ష్మ ధూళి కణాలు (పిఎం2.5), సూక్ష్మధూళి కణాలు (పిఎం10), సల్ఫర్ డయాక్సైడ్,కార్బన్ మొనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు తదితర 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఇటీవల కాలంలో గతంతో పోలిస్తే నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

డీజిల్ పొగ..సెగను అరికట్టాలిలా.. పదిహేనేళ్లకు పైబడిన వాహనాలను రోడ్డెక్కకుండా చూడాలి. భారీగా పొగ వెదజల్లుతున్న వాహనాలను ఆర్టీఏ, ట్రాఫిక్ అధికారులు సీజ్ చేయాలి. ప్రతీ వాహనానికి ఏటా కాలుష్య తనిఖీలు విధిగా నిర్వహించాలి. గ్రేటర్ పరధిలోని సుమారు 560 పెట్రోలు బంకుల్లో ఇంధన నాణ్యతపై నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలి. కల్తీ ఆనవాళ్లుంటే బంకులను సీజ్ చేయాలి.

చెట్టు మీద నుంచి పడి కార్మికుడి మృతి

సాఫ్ట్‌వేర్ సంస్థలో గార్డెనింగ్ పనులు చేస్తుండగా ప్రమాదం

ప్రమాదంలో మృతిచెందిన శ్రీనివాస్ మృతదేహం

గచ్చిబౌలి, నవంబరు 6 ప్రభాతవార్త : సాఫ్ట్‌వేర్ సంస్థలో గార్డెనింగ్ పనులు చేపడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కిందపడి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరి ధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా అడవి కేశపురం గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్(46) నగరానికి వలస వచ్చి గచ్చిబౌలిలోని టిసిఎస్ సాఫ్ట్‌వేర్ సంస్థలో గార్డెనింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గతనెల 29వ తేదీన ఉదయం 10.30 ప్రాంతంలో గార్డెనింగ్ పనుల్లో భాగంగా టిసిఎస్ సంస్థ ఆవరణలోని చెట్లు కొట్టే పనులు చేపడుతున్నాడు. ఈ క్రమంలో ఓ చెట్టు ఎక్కి కొమ్మలు కొట్టే క్రమంలో శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయం కావడంతో సంస్థ నిర్వాహకులు వెంటనే టిసిఎస్ ఆంబులెన్స్‌లో స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి నుంచి శ్రీనివాస్‌ను మెరుగైన చికిత్స కోసం జూబ్లిహిల్స్ ఆపోలో ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ పరిస్థితితి అంతకంతకు విషమించడంతో నవంబరు 1వ తేదీన మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్ ఈనెల 5వ తేదీన మద్యాహ్నం మృతిచెందాడు. ఈమేరకు శ్రీనివాస్ కుమారుడు వంగ క్రాంతికుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అన్ని వెనుకబడిన కులాల ప్రయోజనాలను పరిరక్షిస్తున్నాం

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

తార్నాక, నవంబర్ 6 ప్రభాత వార్త: అన్ని వెనుకబడిన కులాల ప్రయోజనాలను పరిర క్షిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. లాలాపేట్ గౌడ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవా నికి పద్మారావుగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గౌడ కులస్థులు ఎన్నో ఏళ్లగా ఎదు ర్కోంటున్న సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సంఘం భవనానికి రూ. 6లక్షలు అందజేస్తున్నట్లు పద్మారావుగౌడ్ తెలిపారు. లాలాపేట్ గౌడ సంఘం అధ్యక్షులు కూరెల్లి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని విదాలు గా పద్మా రావు గౌడ్ సహాయ సహకారాలను అందిస్తున్నారని ఆయన వెంటే మేము ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస యువనేతలు కిషోర్‌కుమార్, రామేశ్వర్ గౌడ్, గౌడ సంఘం డెవలప్ మెంట్ సభ్యులు కూరెల్లి పాపయ్య,కూరెల్లి రాజేశ్వర్‌గౌడ్, సుదగోని వెంకటేష్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్‌తో పాటు నాయకులు జీడీ అమర్‌నాథ్‌గౌడ్, కూరెల్లి నాగరాజుగౌడ్,పాలకుర్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

8న చంద్ర గ్రహణం.. ఉజ్జయినీ మహాకాళీ ఆలయం మూసివేత

మరుసటి రోజు సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం

బేగంపేట నవంబరు 6,ప్రభాతవార్త : ఈ నెల 8వ తేదీన చంద్ర గ్రహణం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయాన్ని పూజల అనంతరం మూసివేసి మరుసటి రోజు సంప్రోక్షణ తరువాత ఆలయాన్ని తిరిగి తెరిచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.మంగళవారం చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయంలో చండీ హోమము,పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆలయాన్ని మూసి వేసి బుధవారం ఉదయం గం 10లకు చండీహోమాన్ని నిర్వహించనున్నారు. అదే విధంగా ఆలయంలోని శ్రీవీరబద్ర దేవాలయంలో మంగళవారం జరిగే జ్వాలా తోరణం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నామని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ సహాయ కమీషనర్ మరియూ కార్య నిర్వహణాధికారి మనోహర్‌రెడ్డి తెలియజేసారు.

వీలైనంత వేగంగా పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల అందజేతకు కృషి

బేగంపేట పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఆర్‌పిఓ బాలయ్య

ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి దాసరి బాలయ్య

బేగంపేట నవంబరు 6, ప్రభాతవార్త : పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా ఇక నుంచి వీలైనంత త్వరితంగా పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల అందజేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి దాసరి బాలయ్య తెలియజేసారు. ఇప్పటి వరకు ఉన్న కాల పరిమితిని మరింత కుదించి వేగంగా అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శనివారం నుంచి పీసీసీ అప్లికేషన్లను ప్రాసెస్ చేసేందుకు ప్రత్యేకంగా ఐదు పీఎస్‌కే లు పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సర్టిఫికెట్లను వేగవంతంగా అందించేందుకు బేగంపేట, అమీర్‌పేట, టోలీచౌకి, కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా సేవలను అందిస్తున్నామన్నారు.ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 3700 వచ్చాయని వాటిలో దాదాపు 50శాతం బుక్ చేయబడ్డాయని, మిగిలిన 1460 ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలలో అందుతున్న సేవలను తెలుసుకునేందుకు బేగంపేట, అమీర్‌పేట పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలను సందర్శించి దరఖాస్తుదారుల నుంచి సమాచారాన్ని ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి బాలయ్య అడిగి తెలుసుకున్నారు.

చాదర్‌ఘాట్‌లో కార్డన్ సెర్చ్

45 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో ఎసిపి దేవేందర్, ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, నవంబర్ 6 ప్రభాతవార్త : చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్‌లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిసిపి సునీల్‌దత్ ఆధ్వర్యంలో అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి, సుల్తాన్ బజార్ ఎసిపి దేవేందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డిలు సుమారు 500 మంది సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భగా అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనిఖీలలో 10 మంది అనుమానితులను, కమల్‌సింగ్ అనే రౌడీ షీటర్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా సరైన ధృవపత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్‌కు ఉపయోగించే 7 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి రిజాక్ అనే నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారినుండి 65 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు జంతువులనుండి తయారు చేసే 75 కిలోల కల్తీ ఆయిల్‌ను సీజ్ చేయడం జరిగిందని చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్డన్ సెర్చ్ నిర్వహించడంద్వారా ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు.